తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
12 జూన్ 2026
పేజీలు - 8

# చదువులమ్మ, బడి పిరం

- పోటీ పడుతున్న కుటుంబాలు
- చితికి పోతున్న చిన్న కుటుంబాలు
- ప్రభుత్వం విద్యపై చిన్నచూపు అందుకే వెనుకబాటు
- విద్యార్థులు వస్తే చదువు చెప్పుదామని ఉపాధ్యాయులు ఎదురుచూపు

**కాటారం, జూన్ 11 (జనం సాక్షి) : ఒకరిద్దరు పెద్ద స్కూల్‌కి పంపిస్తే, మిగిలిన వాళ్లు 'మా పిల్లాడు తక్కువ అయిపోతాడేమో' అని అప్పు చేసి మరీ పంపిస్తున్నారు. దీనితో అప్పులు, గొడవలు, కుటుంబం విచ్ఛిన్నం అవుతోంది. సమస్య డబ్బు కాదు, 'సమానత్వం' అనే భయం. 'మంచి స్కూల్" అంటే పెద్ద ఫీజు కాదు అని గుర్తించండి పెద్ద స్కూల్‌లలో బిల్డింగ్, ఏసీ, బస్సు కోసం ఫీజు కట్టిస్తారు. కానీ పిల్లాడి బేసిక్స్ - చదవడం, రాయడం, లెక్కలు - బాగా చెప్పే టీచర్ ఒకరు ఉంటే చాలు.**

ఊళ్లోని ప్రభుత్వ స్కూల్, చిన్న ప్రైవేట్ స్కూళ్లలో మంచి టీచర్లు ఉన్నారేమో వెతకండి. ఫీజు కన్నా టీచర్‌ని ఒక్కసారి కలిసి 'నా పిల్లాడి వీక్ పాయింట్స్ ఏంటి?' అని అడగండి. పిల్లాడిని పట్టించుకునే టీచర్ ఉంటే చాలు. ఒక్క కుటుంబం మొత్తం భారం మోస్తే కూలిపోతుంది. 4-5 పేద కుటుంబాలు కలిసి ఒక ట్యూషన్ పెట్టుకోవచ్చు. నెలకి రూ.500 చొప్పున ఇచ్చినా మంచి ట్యూటర్ వస్తాడు. ఇది రూ.3000 ఫీజు కన్నా బెటర్. ప్రభుత్వ స్కీములు వాడుకోండి - విద్యా వాలంటీర్లు, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన లాంటివి. చాలా మందికి ఇవి తెలుసుకోవడం లేదు. ఈ విషయాలపై ఎందరో విద్యావంతులు చెబుతున్న ప్రజలు పట్టించుకోకుండా పోటీపడుతూ విద్య కోసమే కుటుంబంలో 50% ఖర్చు పెడుతూ అప్పులపాలవుతున్నారు. అప్పులను తీర్చేందుకు నానా తంతాలు పడుతూ చివరకు తీర్చలేక ఉన్న భూములు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయులు అధికంగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల పట్ల ప్రజలకు విశ్వాసం కూలిపోయి ప్రభుత్వ పాఠశాలకు పంపితే మా పిల్లోడికి చదువు రాదని, ఇంగ్లీషు రాదని ప్రైవేట్ పాఠశాల వైపు మొగ్గుచూపుతున్నారు. ఇంటర్ డిగ్రీ లేదా ఇంజనీరింగ్ చదివే పిల్లలు బేసిక్ లో ప్రభుత్వ పాఠశాలలో చదివి పిల్లలు ఇంగ్లీష్ రాక ఉద్యోగ కాంపిటీషన్లో వెనుకబడుతున్నారని అందుకని ప్రైవేట్ పాఠశాల వైపు ముగుచూపుతున్నారు. ఉపాధ్యాయులకు మిగతా 8లో..






## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు సాధించాలి

- పంటల మార్పిడి సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- జిల్లాస్థాయి మెగా రైతు మేళా కార్యక్రమం

వార్త మెయిన్ 7లో

## ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

వార్త మెయిన్ 7లో

## మట్టి, మొరం దోపిడీ

- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు



**ఆత్మకూర్, జూన్ 11 (జనం సాక్షి):** అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులోని మట్టి మొరంను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గురువారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ పెద్ద చెరువులోని మట్టిని, మొరమును టాక్టర్ల ద్వారా తరలిస్తూ ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అక్రమంగా మట్టిని మొరంను తరలిస్తున్నారని గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదని విమర్శలు వినవస్తున్నాయి. అక్రమంగా ఇష్టరాజ్యంగా మట్టిని తరలిస్తున్న కూడా అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని దాని వెనుకున్న ఆంతర్యం ఏమిటని పెద్దాపూర్ గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఎండాకాలం వచ్చిందంటే చాలు అక్రమంగా మట్టి దందాజేసే మాఫియా ముఠాకు కాసుల వర్షం కురుస్తుంది. అధికారులతో కొమ్ముక్కై ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులోని మట్టిని యదేచ్ఛగా రవాణా చేస్తూ అధిక ధరలకు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ ఏఈ వాసంతిని వివరణ కోరగా చెరువులో మట్టిని తరలించేందుకు ఎవరికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ట్రాక్టర్లను అడ్డుకొని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## బల్క్ భూములు, సాదా బైనామా దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- సర్వేలో వేగం పెంచి నివేదికలు ఇవ్వాలని ఆదేశం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలో బల్క్ భూములు, సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో బల్క్ భూ సమస్యలు, సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా సర్టిఫికేట్ల జారీ తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న రైతులకు భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు బల్క్ భూముల సర్వే జరుగుతోందని, సర్వేలో వేగం పెంచి నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, శాఖల మధ్య సమన్వయం పెంచి సమస్యలను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని, మీ సేవా కేంద్రాల ద్వారా జారీ చేసే సర్టిఫికేట్లు జాప్యం లేకుండా సత్వరం జారీ చేయాలని తెలిపారు. ముఖ్యంగా విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్నందున ఆలస్యానికి తావు లేకుండా సర్టిఫికేట్లు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఆర్ఓ వసంతకుమారి, భూపాలపల్లి, కాటారం డివిజన్ ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

## అఖిల భారత రైతుకూలీ సంఘం మండల కమిటీ సమావేశంలో డిమాండ్



**నెన్నెల్, జూన్ 11( జనం సాక్షి)** నెన్నెల్, మండలంలోని గుండ్లసోమారం గ్రామంలో అఖిల భారత రైతుకూలీ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా వ్యవసాయ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ అదానీ, అంబానీలను పెంచి పోషిస్తోందని విమర్శించారు. దేశ జనాభాలో అధిక శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. రైతాంగానికి చట్టబద్ధమైన మద్దతు ధర కల్పించి స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు పంటలకు పెట్టుబడులు పెట్టి గిట్టుబాటు ధరలు లేక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు న్యాయం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఇంద్రవెల్లి సభలో ఇచ్చిన హామీల మేరకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గిరిజనులు, గిరిజనేతరుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. జీవో 49 పేరుతో సాగుభూములపై ఆంక్షలు విధించి పేదల జీవనాధారాలను దెబ్బతీయడం సరైంది కాదన్నారు. రైతు, కార్మిక, గిరిజన, దళిత ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. సమావేశంలో మండల నాయకులు, రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడిగా బండి హరీష్

**చెన్నారావుపేట, జూన్ 11( జనం సాక్షి):** మండల ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడిగా అమీనాబాద్ గ్రామ ఉప సర్పంచ్, యువజన కాంగ్రెస్ మండల అస్యక్షులు బండి హరీష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉప సర్పంచుల ఫోరమ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దండా నరేష్ తెలిపారు. గురువారం చెన్నరావుపేట మండల కేంద్రంలో ఉప సర్పంచుల ఫోరమ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులుగా బండి హరీష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు హరీష్ మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో ఉప సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఫోరమ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి సహకరించిన కాంగ్రెస్ మండల కమిటీకి ఆయా గ్రామాల ఉప సర్పంచులకు ధన్యవాదాలు తెలిపారు. ఉప సర్పంచ్ల ఫోరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంతుర్తి



అన్వేష్, ప్రధాన కార్యదర్శిగా మెరుగు బాబు, అధికార ప్రతినిధిగా కక్కెర్ల రజిత, కోశాధికారిగా దొంతి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చాపల మధుకర్, లింగాల సారంగం, సహాయ కార్యదర్శిబానోతు రవి, కార్యదర్శులుగా భూక్య హరీష్, బాదావత్ బిక్షపతి, ధారావత్ కవితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, బోడ సంపత్, ఆయా గ్రామాల ఉప సర్పంచులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేసిన మాధవరెడ్డి

**చిట్యాల, జూన్ 11(జనం సాక్షి ):** యువ క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామ వాస్తవ్యులు, కోల్ ఇండియా సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు బిల్లా మాధవరెడ్డి గ్రామంలోని క్రీడాకారులకు గురువారం క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, క్రీడాకారులు మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి ఇటువంటి సహకారం ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. అనంతరం బిల్లా మాధవరెడ్డి మాట్లాడుతూ.. క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన యువతకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారుల



అభివృద్ధికి తన వంతు సహకారం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సారయ్య, నాయకులు సాదరాజు, సర్వ శరత్, వల్లబోజు నరేష్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# స్మార్ట్ స్కూల్‌గా రూపుదిద్దుకున్న పాఠశాల

## అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ప్రధానోపాధ్యాయురాలు గీత పిలుపు

**మల్హర్,జూన్ 11(జనంసాక్షి)** మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని ఎంపీపీ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల అన్ని రకాల వసతులతో స్మార్ట్ స్కూల్ గా రూపుదిద్దుకొని రానున్న విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఆహ్వానం పలుకుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత వివరించారు ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో లభించే అన్ని రకాల ఉచిత వసతులతో పాటు ప్రత్యేకంగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు, రాంకీ ఫౌండేషన్ వారి సౌజన్యంతో డిజిటల్ క్లాసులు, లైబ్రరీ,ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్, ఫర్నిచర్ లాంటి అదనపు సౌకర్యాలతో అంకిత భావం కల ఉపాధ్యాయుల పనితీరుతో నాణ్యమైన విద్యను



అందించడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు. అంతేకాకుండా గ్రామ సర్పంచ్ మరియు తల్లిదండ్రుల సహకారంతో ఈ విద్యా సంవత్సరం పిల్లలకు ట్రాన్స్పోర్ట్ ఫెసిలిటీ కూడా అందించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలియజేశారు.

# పార్డి (బి)లో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

## దళారులను నమ్మి మోసపోవద్దు : సర్పంచ్ ప్రవీణ్



**కుబీర్, జూన్ 11, (జనంసాక్షి):** కుభీర్ మండలం పార్డి (బి) గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు ఉప కేంద్రాన్ని గురువారం ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి గ్రామ సర్పంచ్ ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని కోరారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం క్వింటాల్ జొన్నలకు రూ. 3,699 మద్దతు ధర కల్పిస్తోందని తెలిపారు. ప్రైవేట్ వ్యాపారుల కంటే ప్రభుత్వ కేంద్రాల్లోనే మెరుగైన ధర లభిస్తుందని, గ్రామ రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపి సి.ఏ.లు సాయినాథ్, రమేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**బచ్చన్నపేట జూన్ 11 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆధార్ సెంటర్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ సెంటర్ నిర్వాహకుడు రాగిరు ప్రశాంత్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధార్లొ ఏ సమస్య ఉన్న వచ్చినవారికి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి



**చెన్నారావుపేట, జూన్ 11( జనం సాక్షి ):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కోరారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వీధిలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని, మంజుల, కౌసర్, సూరయ్య, వార్డు సభ్యురాలు గొడిశాల భవాని సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

**మహా ముత్తారం జూన్ 11 (జనం సాక్షి)** మండల కేంద్రానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరికయ్యారు. గురువారం మండల కేంద్రానికి చెందిన పంగ సురేష్, మారగోని బాపు, (పులి బాపు) జాడి బాపు, లు మండల సర్పంచులకు ఫోరం అధ్యక్షులు కొండ గొర్ల బాపు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక చేశారు. వారిని ఆహ్వానించిన ఐటీ శాఖ



మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువాలు వేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మార్క బాపు, మహిళా మండల ఉపాధ్యక్షురాలు బౌతు రమ్య,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గాదె రవీందర్,మహా ముత్తారం టౌన్ యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తులను వేగవంతంచేస్తూ పరిష్కారం చూపాలి

### కాటారం సబ్ డివిజన్ ఆర్డిఓ రవీందర్



**మహాముత్తారం జూన్ 11 (జనం సాక్షి)** పెండింగ్ దరఖాస్తులను వేగవంతం చేస్తూ పరిష్కార మార్గం చూపాలని సబ్ డివిజన్ కాటారం ఆర్డిఓ రవీందర్ అన్నారు. గురువారం మహా ముత్తారం మండల తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయాన్ని పరిశీలించారు.కార్యాలయం సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కార మార్గ దిశగా పరిష్కరించాలని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులు పూర్తిచేయాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులన్నీటిని వేగవంతం చేస్తూ పరిష్కార మార్గాన్ని వెనువెంటనే చూపించాలని కార్యాలయం సిబ్బంది సమయపాలన పాటిస్తూ దరఖాస్తులన్నింటికీ పరిష్కార మార్గం చూపాలని ఆయన ఆదేశించారు. తాసిల్దార్ శ్రీనివాస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బోర్నపల్లి సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ 41వ జన్మదిన వేడుకలు

**టేకుమట్ల జూన్ 11 జనంసాక్షి** టేకుమట్ల మండల కేంద్రంలో కాక అభిమానులందరూ కృప బేకరీ దగ్గర శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించిన కాకా అభిమానులు కాక మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ప్రజలకు మరింత సేవ చేయాలని కష్టం వచ్చినప్పుడు అండగా ఉండాలని ప్రజల మనిషిగా జీవించాలని ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని మీ సేవలు అద్భుతం అని కోరుతున్నాం మాకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న కాకుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మారపల్లి మల్లేష్ రామ్ రామ్ చందర్ మాదిగ సర్పంచ్ మాట్ల శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి ఆంధ్రప్రభ రిపోర్టర్ ఓం నారాయణ వినాయక షాప్ యజమాని రమేష్ నిక్కి మహేష్ అజయ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన నెన్నెల ఫోటో వీడియో గ్రాఫర్స్ సంఘం నూతన కమిటీ




**నెన్నెల, జూన్ 11( జనం సాక్షి)** నెన్నెల: మంచిర్యాల జిల్లా ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెన్నెల ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్ణీత సమయంలో ఒకే ప్యానల్ నామినేషన్లు దాఖలు కావడంతో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా రత్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సుంకర తిరుపతి, కోశాధికారిగా చెలమటికారి రాజశేఖర్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను జిల్లా సంఘం నాయకులు అభినందించారు. ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమం కోసం కృషి చేస్తూ సంఘ బలోపేతానికి కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షించారు.

## దశాబ్దాల కల.... నెరవేరిన వేళ



**చిట్యాల,జూన్ 11 ( జనం సాక్షి):** మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చిట్యాల మండల కేంద్రం వెంకట్రావుపల్లి (సి )గ్రామానికి చెందిన 110 మంది ఎస్సీ కుటుంబాలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఇంటి స్థలం లేని పేద ప్రజలకు అప్పటి ప్రభుత్వం ప్రైవేట్ స్థలం కొని పట్టాలు ఇవ్వడం జరిగింది. అప్పటినుండి గత పాలకుల నిర్లక్ష్యం వలన ఇల్లు కట్టుకోలేని పరిస్థితి నెలకొన్న క్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవుగా అసెంబ్లీలో మాట్లాడి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే, కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఆర్డీవో , ఎమ్మార్వో,ఎంపీటీసీ, సర్వేయర్ కలిసి హద్దులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కట్కూరి పద్మ నరేందర్. దబ్బేట అనిల్. మాజీ సర్పంచ్ చిలుకల రాయకొంరు. టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్ రవీందర్. బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్. దబ్బేట రవి. యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

- కల్తీకి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్.



**చెన్నారావుపేట, జూన్ 11( జనం సాక్షి ):** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులు పంటల సాగు కోసం విత్తనాలు ఎరువులు కొనుగోలు చేస్తున్న తరుణంలో కల్తీ విత్తనాలు నకిలీ ఎరువులు పురుగు మందుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శ సంగెం రమేష్ అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, రైతుల జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాణ్యతలేని విత్తనాలు వేసి రైతులు వేల రూపాయల పెట్టుబడులు పెట్టి నష్టపోతున్న సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా చోటు చేసుకుంటున్నయని తెలిపారు. వ్యవసాయ అధికారులు ప్రతిరోజు విత్తన ఎరువులు పురుగుమందుల దుకాణాలను ఆకస్మికతనిఖీలు చేసి షాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించాలని సూచించారు. అనుమతి లేని కల్తి విత్తనాలు విక్రయించే దుకాణాలపై పిడి యాక్ట్ ఫర్టిలైజర్ అండ్ కంట్రోల్ అండ్ ఆర్డర్ కింద కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కూడా బిల్లులు తీసుకొని విత్తనాల ప్యాకెట్లపై ప్లాట్ నెంబరు ఉత్పత్తి తేదీ గడువు తేదీ ట్యాగ్ ఉన్నదా లేదా అని పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు.కల్తీ విత్తనాల పట్ల పంట నష్టం వాటిల్లితే రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయ అధికారులకు వెంటనే ఫిర్యాదు చేయాలని మానవ హక్కుల కమిటీ ఎప్పుడు రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం కల్తీకి పాల్పడే వ్యాపారులపై ఉక్కు పాదము మోపాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ-2లకు ఎస్ఐఆర్‌పై ప్రత్యేక శిక్షణ: ఆడే గజేందర్



**నెరడిగొండ జూన్11(జనంసాక్షి):** బోథ్ నియోజకవర్గంలోని ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ బిఅల్ఏ- 2 తప్పకుండా హాజరు కావాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పిలుపునిచ్చారు.గురువారం రోజున ఆయన మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బిఅల్ఏ-2లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీ శనివారం మధ్యాహ్నం 1 గంటలకు ఇచ్చోడలోని గంగారెడ్డి గార్డెన్‌లోనిర్వహించనున్నట్లు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి పీసీసీ ట్రైనర్ రాథోడ్ నరేష్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శిక్షణలో భాగంగా స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్ (ఎస్ఐఆర్)కార్యక్రమం,బూత్ స్థాయి నిర్వహణ,ఓటర్ల జాబితా పరిశీలన,కొత్త ఓటర్ల నమోదు,ఓటర్ల వివరాల సవరణ,అలాగే పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నారని పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో బిఎల్ఏ-2ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.ప్రతి బిఅల్ఏ-2 ఈ శిక్షణా కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై ఎన్నికల సంఘం మార్గదర్శకాలు,ఎస్ఐఆర్ ,ఓటర్ల జాబితా నిర్వహణకు సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.అన్ని మండలాల బిఎల్ఏ-2లు ఈ కార్యక్రమంలో తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని ఆడే గజేందర్ పిలుపునిచ్చారు.

# ప్రయివేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

- ప్రభుత్వం ఫీజు నియంత్రణ కమిషన్ ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్, వెలిశాల శ్యామ్




**తొర్రూర్,జూన్ 11 (జనం సాక్షి):** ప్రవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని ప్రభుత్వం అరికట్టాలని డివిజన్ కేంద్రంలో ఎస్సీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎస్సి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్, రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపార వస్తువుగా మార్చుకొని అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని ఈ వసూళ్లపై ప్రభుత్వ అధికారులు మౌనం వహిస్తున్నారని అన్నారు. ఫీజు నియంత్రణపై అధికారులు చర్యలు తీసుకోలేకపోవడం వల్ల ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ చేస్తున్నారని పాఠ్యపుస్తకాల పేరుతో నోట్ బుక్స్ పాఠశాలలోనే అమ్ముతూ వ్యాపార దందా చేస్తున్నారు.ఈ ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రయివేట్ పాఠశాలపై ఫీజు నియంత్రణ కమిషన్ ఏర్పాటు చేసి నిర్దిష్టమైన ఫీజు మెనూ పెట్టాలని కోరారు.పాఠశాలలో పుస్తకాలు, నోట్ బుక్స్ స్టేషనరీ అమ్మకాలను పూర్తిగా అరికట్టాలని పాఠశాలలను పుస్తకాలు అమ్మే పాఠశాలలను వెంటనే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, శ్రీనివాస్, నవీన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షుడిగా జలగం ప్రవీణ్




**స్టేషన్ ఘన్‌పూర్ , జూన్ 11 ( జనం సాక్షి ) :** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జనగామ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన జలగం ప్రవీణ్ ను నియమించడం జరిగిం దని బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట అధ్యక్షుడు ఇబ్రం శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. జలగం ప్రవీణ్ స్టేషన్ ఘనపూర్ మండలంలో గత 2019 నుండి గ్రామ స్థాయి నుండి బహుజన వాదాన్ని బలోపేతంచేస్తూ మండలఅధ్యక్షులుగా, నియోజవర్గ అధ్యక్షులుగా పార్టీకి అందిస్తున్న సేవలకు గాను,ముందుకు నడిపిస్తున్న విధానాన్ని మెచ్చుకుంటూ బహుజన్ సమాజ్ పార్టీ తెలంగా ణ రాష్ట అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ బుదవారం జిల్లా అధ్యక్షుడిగా జలగం ప్రవీణ్ కు బాధ్యతలు ఇచ్చి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్గాల పేద ప్రజలకు న్యాయం చేసే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అనీ,యువత రాజకీయా లకురావాలని పిలుపునిస్తూ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ లు పథకాల పేర్లతో ప్రజలను ఓట్లు వేయించుకొని పబ్బం గడుపుతున్నారని, రాజ్యాంగాన్ని వారు అమలు పరచలేదని నిజమైన అభివృద్ధి జరగడం లేదని అన్నారు. సామాజిక సమన్యాయం బీఎస్పీ పార్టీతోనే సాధ్యమని మహనీయుల ఆశయాల కొరకు జిల్లాలో బహుజన వాదం బలోపేతంకై శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. నా పైన నమ్మకంతో మహనీయుల ఆశయాల కొరకు జనగాం జిల్లాలో బహుజన వాదం బలోపేతంకై నాకు బహుజన్ సమాజ్ పార్టీ జనగాం జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ కి, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృద యపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నెల రోజులుగా వృధా పారుతున్న మిషన్ భగీరథ నీరు

## ఆదిలాబాద్ జిల్లా ఆర్టీఐ ఉపాధ్యక్షుడు షేక్.షాకీర్






బజార్హత్నూర్/ఇచ్చోడ జూన్ 11 ( జనం సాక్షి):- మండలంలోని కొకస్ మన్నూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుండా ప్రదేశాన్ని ఆనుకొని ఉన్న జాదవ్ నితిన్ పొలం దగ్గరలో కుడి వైపు వెళ్తున్న మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ లీకేజ్ ద్వారా గత నెల రోజుల పైగా నీరు వృధా కొకస్ మన్నూర్ ప్రధాన రహదారి వెంబడి దాదాపు 2 హెచ్పి మోటర్ పంపు పోసినట్టుగా వృధాగా పోతున్నాయి. గత నెల రోజులుగా ఈ నీరు వృధా అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని సమీపంలోని గ్రామస్తులు అన్నారు ముందే వర్షాకాలం వర్షాలు ఎక్కువై ఆ మురికి నీళ్లంతా ఆ పైపులో చేరి గ్రామస్తులు రోగుల బారిన పడే అవకాశం ఎంతో ఉందని అన్నారు. కొకస్ మన్నూర్ ప్రధాన రహదారి వెంబడి ఈ విధంగా నీరు వృధా అయిన నిత్యం వందలాది మంది రాకపోకలు జరుగుతాయి. అదేవిధంగా ఇక్కడి నుండి సంబంధించిన అధికారులు కూడా వెళ్తుంటారు. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటిని వృధా చేయవద్దని కొకస్ మన్నూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు. కొకస్ మన్నూర్ గ్రామ సర్పంచి ని చరవాణి లో సంప్రదించగా వారు స్పందించి మిషన్ భగీరథ మెయిన్ లైన్ అది మా పరిధిలోకి రాదని ఏదైనా ఉంటే గ్రామం లో ఏమైనా మరమ్మతులు ఉంటే అవి మేమే చేపిస్తామని తెలిపారు. కొకస్ మన్నూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ చరవాణిలో సంప్రదించగా ఆయన కూడా అదే విధంమైన సమాచారం ఇచ్చోడ మిషన్ భగీరథ ఏఈ మిషన్ భగీరథ ఏఈ రాకేష్ ను చరవాణిలో సంప్రదించగా ఆయన స్పందించి ఈ సమస్య నా దృష్టికి రాలేదని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఆర్టిఐ ఉపాధ్యక్షుడు షేక్ షాకీర్ స్పందించి వీటి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని వచ్చేది ముందే వర్షాకాలం గ్రామస్తులు రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి వెంటనే సంబంధిత అధికారులు చొరవ చూపి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని విలేఖరి సమక్షంలో తెలిపారు.

# నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ

గుడిహత్నూర్ (జనం సాక్షి) అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలో ని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు ఎంఈఓ రాథోడ్ ఉదయ్ రావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఖాళీలు హెడ్కుక్ 1 అసిస్టెంట్ కుక్ ఒకటి ఏఎన్ఎం ఒకటి హెడ్ కుక్కు10వ తరగతి అసిస్టెంట్ వంట మనిషి కి ఏడవ తరగతి ఏఎన్ఎం కు ఇంటర్ తో పాటు ఏఎన్ఎం ట్రైనింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని తెలిపారు మహిళా అభ్యర్థులు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు వారు దరఖాస్తులను ఎమ్మార్సీ కార్యాలయంలో ఈనెల 16వ తారీకు లోపల అప్లై చేసుకోవచ్చని తెలిపారు.శ్రీధర్ 9491558023

## ఖానాపూర్ సబ్ రిజిస్టర్‌గా కిరణ్ తేజావత్ బాధ్యతల స్వీకరణ



ఖానాపూర్ రూరల్ 11జూన్ (జనం సాక్షి ): ఖానాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నూతన సబ్ రిజిస్టర్‌గా కిరణ్ తేజావత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఇంతకుముందు ఖానాపూర్ సబ్ రిజిస్టర్‌గా విధులు నిర్వహించిన స్వామి దాస్ బదిలీపై నిర్మల్‌కు వెళ్లడంతో, ఆయన స్థానంలో కిరణ్ తేజావత్‌ను ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కిరణ్ తేజావత్ మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యాలయ సిబ్బందితో సమన్వయం చేసుకుని సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

# మంత్రిపై విమర్శలు చేస్తే రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తాం



కాళేశ్వరం , జూన్ 12 , ( జనం సాక్షి). పది సంవత్సరాలు అధికారం అనుభవించి ప్రజలకు 10 ఇండ్లు కూడా ఇప్పించలేని పుట్ట మధు ఈరోజు స్థానిక మంత్రి శ్రీధర్ బాబు , టిపిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబులు మంచి మనసుతో ప్రజలకు ఇందిరమ్మ కట్టి ఇస్తుంటే కడుపు మంటతో వారిపై విమర్శలు చేయడం సరికాదని మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేక రాజబాబు అన్నారు. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు పై పుట్ట మధు చేసిన విమర్శలపై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పుట్ట మధు శాసన సభ్యునిగా ఉన్నప్పుడు ఒక సంఘటన లో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటే బాధితులు మధు అనుచరుడి పై పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇస్తే యూట్యూబ్ ఛానెల్ లో ఇష్టం వచ్చినట్టు వ్యక్తిగత వీడియోలు ప్రసారం చేయడం వల్ల వారు అవమానభారంతో చనిపోయారని తెలిపాడు. చనిపోయిన కుటుంబం పక్షాన నిలబడవలసింది పోయి చావుకి కారణమైన వారికి వత్తాసు పలికి నానా హంగామా చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూసిన పుట్ట మధుకు ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని అన్నారు. మధు హయాంలో మంథని లో లాయర్ హత్యలు ,దళిత బిడ్డలైన మంథని మధుకర్, రెవెల్లి రాజబాబు, జాడి కవిరాజు లు చావులు జరిగాయని అన్నారు. కాళేశ్వరంలో హరిత హోటల్ కోసం, పోలీస్ స్టేషన్ కోసం దళితుల భూములు బలవంతంగా లాక్కొని మీ కులానికి సంబంధించిన సబ్ డివిజన్ ఆఫీసర్ తో తనపై కేసు పెట్టించి, రెండు రోజులు పోలీస్ స్టేషన్ లో నిర్బంధించింది నువ్వు కదా పుట్ట మధుకర్ కొన్ని ప్రశ్నించాడు.ప్రశాంతంగా ఉన్న మంథని లో అలజడి సృష్టించి రాజకీయ క్రీడ ఆడుకుందామని చూసే నీలాంటి వాళ్ళ ఆటలు సాగనివ్వం అని తప్పకుండ నీకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయడానికి మా కాంగ్రెస్ సైనికులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇలాంటి వ్యక్తులు బైట ఉంటే సమాజానికి చాలా ప్రమాదం జరిగే అవకాశం ఉంది కనుక ఇలాంటి వ్యక్తులపై పోలీస్ లు కఠినం గా వ్యవహరించాలని లేతకారి రాజబాబు డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిట్టూరి నాగేష్, మైనారిటీ మండల నాయకులు సయ్యద్ ఫరీద్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ పానం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త కొండ్ర రాజబాబు గౌడ్ ఉన్నారు.

## వీధి దీపాల దొంగతనం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



కాళేశ్వరం , జూన్ 12 , ( జనం సాక్షి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తులు వీధి దీపాలను దొంగిలించిన సంఘటన కలకలం రేపింది. గ్రామ పంచాయతీ పరిధిలోని పుస్కుపల్లి సమీపంలో విద్యుత్ స్తంభాలకు కొత్తగా ఏర్పాటు చేసిన శాశ్వత స్ట్రీట్ లైట్లకు చెందిన 10 ఎల్ఈడీ దీపాలను నిన్న రాత్రి దుండగులు దొంగిలించారు. మొత్తం 5 విద్యుత్ స్తంభాలకు అమర్చిన ఈ దీపాలను దొంగిలించడం జరిగింది . ఈ విషయంపై గ్రామ పంచాయతీ అధికారులు స్పందిస్తూ ప్రభుత్వ ఆస్తిని నష్టపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## చెరువులను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు



మహబూబాబాద్, జూన్ 11(జనం సాక్షి): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని బంధం చెరువు లో అక్రమంగా రోడ్డు వేయడంతో మహబూబాబాద్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి విషయంపై కలెక్టర్, తహసిల్దార్, ఇరిగేషన్ మరియు మున్సిపల్ అధికారులను పిలిచి చెరువుల ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించడంతో అధికారులు బంధం చెరువు లో ఉన్న రోడ్డు ను తహసిల్దార్ రాజేశ్వరరావు, ఇరిగేషన్ ఏఈ భరత్, టౌన్ సిఐ రఘుపతి రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ అందరూ జెసిబి లతో రోడ్డును తొలగించడం జరిగింది. ఇప్పటికైనా ఎవరైనా చెరువులను ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ అధికారులు హెచ్చరించారు. చెరువులకు ఎఫ్‌టిఎల్ హద్దులు నిర్ణయించి చెరువులను కాపాడుతామని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సింగని అశోక్. కార్యదర్శి మానుకోట గంగపుత్ర ఫిషర్ మ్యాన్ సంఘం అధ్యక్షులు దేశపోయిన రాధాకృష్ణ. నడిగడ్డ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొప్పు వీరన్న, పట్టణ గంగపుత్ర సంఘం కార్యదర్శి కందరబోయిన ఉపేందర్, హనుమంతుని గద్ద ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుర్రం వెంకన్న, మత్స్యకార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలకు దృష్టి, వినికిడి పరీక్షలు అవసరం

## -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్ పటేల్



వరంగల్ ఈస్ట్, జూన్ 11 (జనం సాక్షి) భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రధానమంత్రులలో ప్రధాని నరేంద్ర మోదీ అత్యంత సుదీర్ఘ పదవీకాలాన్ని పూర్తి చేసి విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు, మోదీ అభిమానులు సంబరాలు జరుపుకుంటున్నారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్ పటేల్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం అంతా ప్రధాని మోదీ నాయకత్వంలో సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాలు నిర్వహిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం మోదీ దిష్టిబొమ్మలను దహనం చేయడం వారి రాజకీయ అసహనానికి నిదర్శనమని విమర్శించారు."తాము సాధించలేనిది మరొకరు సాధిస్తే తట్టుకోలేని మనస్తత్వమే కాంగ్రెస్ పార్టీది. ప్రజల మద్దతుతో వరుసగా ప్రధానమంత్రిగా ఎన్నికై దేశాన్ని ప్రపంచ వేదికపై మరింత గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టిన నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం కాంగ్రెస్ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకుల తీరు చూస్తుంటే "తాను తవ్విన గోతిలో తానే పడినట్టు" అనే సామెత గుర్తుకు వస్తోందని సిద్ధం నరేష్ పటేల్ వ్యాఖ్యానించారు.మీనాక్షి నటరాజన్ నామినేషన్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ తన పాత్రపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంలో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని, అనంతరం బీజేపీపై ఆరోపణలు చేయాలని సూచించారు.ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించిందని ఆయన పేర్కొన్నారు. ఒకప్పుడు ప్రపంచ వేదికలపై భారత్‌ను పెద్దగా పట్టించుకోని పరిస్థితి ఉండేదని, నేడు జి-20 వంటి అంతర్జాతీయ వేదికలపై భారతదేశం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.దేశ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, డిజిటల్ విప్లవం గురించి మాట్లాడాల్సిన కాంగ్రెస్ పార్టీ, అభివృద్ధి చర్చలకు బదులుగా ఆరోపణల రాజకీయాలకే పరిమితమైందని ఆయన విమర్శించారు.

## మల్టిపుల్ టాయిలెట్స్ నిర్మాణానికి భూమిపూజ



**తాండూర్, జూన్ 11( జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా :తాండూర్ మండలం మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా తాండూర్ లో ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం మల్టిపుల్ టాయిలెట్స్ నిర్మాణానికి డిప్యూటీ కలెక్టర్ చంద్రయ్య, సర్పంచ్ ముడిమడుగుల సురేష్ కలిసి భూమిపూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించేందుకు ఈ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమములో తాండూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ , ఎంపీడీఓ పి. శ్రీనివాస్, ఎంపీవో జి అనిల్ కుమార్ , ఎంఈఓ శ్రీనివాస్ , ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ , పంచాయతీ కార్యదర్శి దివాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు, ఉపాధి హామీ ఈసీ , టి ఏ , ఎఫ్ఏ, గ్రామ పెద్దలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పలిమెల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన తాటికొండ సాయి శశాంక్



**(పలిమెల జూన్ 11 జనం సాక్షి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)గా తాటికొండ సాయి శశాంక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన బాధ్యతలను స్వీకరించిన అనంతరం విధుల్లో చేరారు.శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం.. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన ఎస్సై సాయి శశాంక్ అన్నారు. మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు మెరుగైన, స్నేహపూర్వక పోలీసింగ్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు.స్టేషన్ పరిధిలో ఎలాంటి చట్ట విరుద్ధ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా సహించేది లేదని, అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. మండలంలో నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపడతామని తెలిపారు.ప్రజల సహకారం అవసరం మండలాన్ని నేరరహితంగా మార్చేందుకు ప్రజలు, స్థానిక యువత పోలీస్ శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. గ్రామాల పరిధిలో ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యక్రమాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి, నేర నియంత్రణలో భాగస్వాములు కావాలని ఎస్సై తాటికొండ సాయి శశాంక్ పిలుపునిచ్చారు.

## మల్లూరు హేమాచలంపై బహిరంగ వేలం పూర్తి

### వేలం ద్వారా సమకూరిన ఆదాయం రూ. 8.10 లక్షలు



**మంగపేట, జూన్ 11 (జనంసాక్షి)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానంలో గురువారం (11-06-2026) వివిధ దుకాణాల నిర్వహణ హక్కుల కోసం బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ బహిరంగ వేలం పాటలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. వీరస్వామి, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులుగా వ్యవహరించిన వరంగల్ నాగమయ దేవస్థానం ఈవో వెంకటయ్య ల సమక్షంలో ఈ వేలం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సాగింది.ఈ వేలం పాటల ద్వారా దేవస్థానానికి రూ. 8,10,000 (ఎనిమిది లక్షల పది వేల రూపాయలు) ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఈ బహిరంగ వేలంలో హేమాచల క్షేత్రంపై వేలం దక్కించుకున్న వారు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి ఎం. నర్సింహారావు (మల్లూరు) రూ. 2,25,000, షాప్ నెం-2 కొబ్బరికాయలు, పూజా సామాగ్రి ఎం. అనురాధ (మల్లూరు) 2,25,000, షాప్ నెం1 హోటల్, కూల్ డ్రింక్స్ బి. శివయ్య (మల్లూరు) 1,10,000, షాప్ నెం-2 హోటల్, కూల్ డ్రింక్స్ పి. సతీష్ (మల్లూరు) 1,10,000, షాప్ నెం-1 బొమ్మలు, గాజులు ఎం. గోవర్ధన్ (మల్లూరు) 70,000, షాప్ నెం-2 బొమ్మలు, గాజులు చొ. వెంకటేశ్వర్లు (మల్లూరు) 70,000 రూపాయల ఆదాయం సమకూరిందని మొత్తం ఆదాయం 8,10,000 రూపాయల ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వహణాధికారి ఎం వీరస్వామి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ సురేష్, స్థానిక గ్రామస్తులు, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడపవద్దు

- మద్యం మత్తులో బైకు నడిపి ఒకరి మృతికి కారణమైన వ్యక్తి అరెస్టు
- మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ కె. స్వామి



**వరంగల్ ఈస్ట్, జూన్ 11 (జనం సాక్షి)** మద్యం మత్తులో ప్రాణాంతకమైన హిట్ అండ్ రన్ (ఢీకొట్టి పారిపోవడం) ప్రమాదానికి పాల్పడిన 33 ఏళ్ల వ్యక్తిని మిల్స్ కాలనీ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ మేరకు ఇన్స్పెక్టర్ కే స్వామి వివరాలు వెల్లడించారు.మద్యం తాగి వాహనాలు నడిపే ముప్పును పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ నిఘాను ముమ్మరం చేసిందని, రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్క వాహనదారుడిని నిశితంగా పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు.ప్రమాదం మరియు అరెస్టు వివరాలు తెలుపుతూ వరంగల్‌లోని లేబర్ కాలనీలో జరిగిన ఒక విషాద ప్రమాదం నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేయబడింది. నవంబర్ 2, 2025 న రాత్రి సుమారు 19:30 గంటల సమయంలో, ఎనుమాముల మార్కెట్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న బాధితుడు కొత్తూరి సుధాకర్ (41), తన ఇంటి ముందు నిలబడి ఉన్నాడు. శివనగర్, వరంగల్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి అయిన నిందితుడు పసుపునూతి ఓం ప్రకాష్ (33), పల్సర్ మోటార్ సైకిల్ (టీఎస్-22-బి-1302) పై అతివేగంగా, అత్యంత నిర్లక్ష్యంగా దూసుకొచ్చి సుధాకర్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సుధాకర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పోలీసుల నిశిత విచారణ మరియు ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ ఎస్ ఎల్ ). నివేదిక ప్రకారం.. ప్రమాద సమయంలో నిందితుడి రక్త నమూనాలో 64.044 ఎంజి ఇథైల్ ఆల్కహాల్ ఉన్నట్లు తేలింది. ఇది అతను భారీగా మద్యం సేవించినట్లు నిరూపించింది. జూన్ 11, 2026 న ఉదయం 10:00 గంటలకు, అందిన నమ్మదగిన సమాచారం మేరకు ఎ.జె. మిల్స్ కాలనీ పోలీస్ బృందం నిందితుడైన పసుపునూతి ఓం ప్రకాష్‌ను బూడిదగడ్డ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకుంది. నిందితుడు తన నేరాన్ని అంగీకరించడంతో, అతడిని న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నారు.నేరం యొక్క తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, భారీగా మద్యం సేవించి బహిరంగ రహదారులపై వాహనం నడపడం వల్ల ప్రాణనష్టం జరుగుతుందని తెలిసి కూడా ఈ చర్యకు పాల్పడినందుకు గాను, పోలీసులు ఈ కేసులో చట్టంలోని సెక్షన్‌ను మరింత కఠినమైన భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) లోని సెక్షన్ 105 (హత్యకు సమానం కాని నేరపూరిత నరహత్య) కు మారుస్తూ, మోటార్ వాహనాల (ఎం వి) చట్టంలోని సెక్షన్ 185 ని కూడా చేర్చారు.

# మాదారంలో బోర్ వేల్ పనులు ప్రారంభం

- నీటి సమస్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి వివరించిన సర్పంచి లక్ష్మణ్
- డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి చొరవతో పనులు ప్రారంభం



**తాండూర్, జూన్ 11(జనం సాక్షి )** మంచిర్యాల జిల్లా, తాండూర్ మండలం మాదారం గ్రామపంచాయతీలో ఎన్నో రోజుల నుంచి నెలకొన్న నీటి సమస్యకు పరిష్కారం దిశగా గురువారం రోజున పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులకు సంబంధించి మాదారం సివిల్ కార్యాలయం ప్రాంగణంలో నూతన బోర్వెల్ వేయడం జరిగింది. దీనివల్ల మాదారం గ్రామపంచాయతీ ప్రజలు నీటి కష్టాలు తీరనున్నాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో కచ్చితంగా మాదారంలోని గ్రామ ప్రజలందరికీ నీటి సౌకర్యం కల్పించాలని ఉద్దేశ్యంతో గ్రామ సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి సమస్య గురించి వివరించడం జరిగింది. దీనికి వెంటనే ఎమ్మెల్యే గడ్డం వినోద్ డి.ఎం.ఎఫ్.టి 5 లక్షలు మంజూరు చేయడం జరిగింది. దీనిలో భాగంగానే గురువారం రోజున బోర్ వేల్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాదారం సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్, ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్ హాజరై కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం గ్రామ ప్రజలందరికీ నీటిని సరఫరా చేసే ఉద్దేశ్యంతో ఈ బోర్ వేల్ వేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ బోర్వెల్ నుంచి వచ్చే నీటినీ డైరెక్ట్ గా మాదారం ఫిల్టర్ బెడ్ లోకి పంపించి గ్రామ ప్రజలందరికీ సరఫరా చేయడం జరుగుతుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదారం ఉపసర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, నీలాయపల్లి ఉపసర్పంచ్ రాపల్లి సతీష్, రాజీవ్ నగర్ ఉప సర్పంచ్ కాపర్తి సుభాష్, కాంగ్రెస్ నాయకులు పుట్ట శ్రీనివాస్, మీనుగు కృష్ణ, పుల్లూరి శ్రీనివాస్, విజయ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులను వినియోగించుకోవాలి

### ప్రధానోపాధ్యాయులు చెర్రీ ప్రభాకర్




**మహా ముత్తారం జోన్ 11 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరి ప్రభాకర్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం గ్రామంలో తల్లిదండ్రుల అవగాహన కోసం ర్యాలీ నిర్వహిస్తూ పిల్లల తల్లిదండ్రులకు తగు సూచనలు చేస్తూ పిల్లల భవిష్యత్తును తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చెల్లి ప్రభాకర్ మాట్లాడుతూ మన గ్రామ ప్రభుత్వ పాఠశాలను ఉన్నతమైన చదువులు చదివిన ఉపాధ్యాయులతో మౌలిక సౌకర్యాలతో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా నడిపిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని విద్య బోధన స్మార్ట్ టీవీ ద్వారా డిజిటల్ క్లాసులు నిర్వహణ పాఠశాల యొక్క ప్రత్యేకత ఉంటుందని అన్నారు. గ్రామంలో పిల్లలతో కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. విద్యార్థులకు చదువుకునేందుకు ఉచితంగా పుస్తకాలు,కాపీలు డ్రెస్సులు షూలు టై, బెల్టు స్పోర్ట్స్ డ్రెస్ అందిస్తున్నామని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం బోధిస్తూ మన గ్రామ పాఠశాలను నడిపిస్తున్నామని అన్నారు. మన గ్రామ ప్రభుత్వ పాఠశాలకు మీ పిల్లలను పంపించి తల్లిదండ్రులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. గ్రామంలో ఉన్న యువతీ యువకులు మరియు ప్రజా ప్రతినిధులు మన ప్రభుత్వ పాఠశాల పట్ల చదువుకునే పిల్లల పట్ల ఎంతో శ్రద్ధ చూపి అధిక సంఖ్యలో విద్యార్థులను నమోదు చేయించేందుకు అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, అపర్ణ అనిల్,శారద, శ్యామల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా పులి రమేష్ గౌడ్



**నల్లబెల్లి, జూన్ 11 (జనంసాక్షి):** నల్లబెల్లి మండల సర్పంచ్ ఫోరం నూతన అధ్యక్షుడిగా దస్తగిరి పల్లె గ్రామ సర్పంచ్ పులి రమేష్ గౌడ్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జాటోత్ రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మచ్చిక రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా దండెం సంపత్, కస్తూరి విజయలక్ష్మి రవీందర్, ప్రచార కార్యదర్శిగా నాగెల్లి జ్యోతి ప్రకాష్, మీడియా ఇంచార్జ్ గా సాపావట్ కవిత దేవు నాయక్, సంయుక్త కార్యదర్శిగా పాడియా రజిత మోతిలాల్, సహాయ కార్యదర్శిగా అర్రెమ్ సాంబయ్య, ముఖ్య సలహాదారులుగా ఊట్కూరి అశోక్ గౌడ్, పల్నాటి మూర్తి, కార్యవర్గ సభ్యులుగా కేలోత్ రాజ్ కుమార్, పురం భాస్కర్, బాదావత్ మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా మండల కేంద్రంలో అన్ని గ్రామాల సర్పంచులు సమావేశమై మండల సర్పంచ్ ల ఫోరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేష్ గౌడ్ మాట్లాడుతూ సర్పంచ్ ల సమస్యల పరిష్కారానికై ఎల్లవేళలా పాటుపడతానని తెలిపారు. ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన తోటి సర్పంచ్ ల కు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్య ఎదురైతే నా దృష్టికి తీసుకురండి: డీసీపీ అంకిత్

### ఇటుకాలపల్లి గ్రామ సభలో హామీ



**నర్సంపేట జూన్ 11 (జనం సాక్షి)** నర్సంపేట మండలంలోని శాంతి భద్రతల సమస్య తీరితే అంతటా అది క్రమక్రమంగా ప్రభావం చూపిస్తుందని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు అనూహ్యంగా డీసీపీ హాజరయ్యారు. గ్రామ స్థాయిలో ఏర్పడే శాంతి భద్రతల సమస్యలు, సైబర్ ఫ్రాడ్ తదితర సమస్యలు తన దృష్టికి సైతం తీసుకు రావచ్చని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. సివిలియన్ కి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతీ పోలీస్ కర్తవ్యం అన్నారు. ఎస్సై అరుణ్, సీఐ శ్రీనివాస్. దైనందిన జీవితంలో ప్రతీ ఒక్కరూ పాటించాల్సిన నియమాలను, నిబంధనలను వివరించారు. ఇంటి నుండి వాహనాలపై బయలుదేరిన వాళ్ళు క్షేమంగా ఇంటికి చేరుకోవాలని "అరైవ్– అలైవ్" గురించి వివరించారు. అనంతరం ఇటుకాలపల్లి గ్రామ సభలో సర్పంచ్ మెరుగు సుమలత శ్రీనివాస్. .మాట్లాడుతూ.. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దాలన్న ఆశయంతో ఉన్నట్లు తెలిపారు. తమకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. గ్రామ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై ఎమ్మార్వో రవి చంద్రారెడ్డి సహా ఇతర శాఖల అధికారులతో గ్రామస్తుల సమక్షంలో చర్చించారు. ప్రజల సూచనలు, సలహాలు తీసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చూస్తానని గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# మున్సిపల్ అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు



**స్టేషన్ ఘన్‌పూర్ , జూన్ 11 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శివుని పెల్లి లో చెరువు కట్టపై చెట్లు తొలగించిన మున్సిపల్ చైర్మన్ కు ,వైస్ చైర్మన్ కు,కమిషనర్ కు, కో ఆప్షన్ సభ్యులకు, కౌన్సిలర్ కు శివునిపల్లి మత్స్య పారి శ్రామిక సహకార సంఘం చైర్మన్ చిక్కుడు రమేష్ ముదిరాజ్ ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు బూర్ల లత శంకర్ ముదిరాజ్ ప్రారం భించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధి శివుని పల్లి లో ఇటీవల నిర్వహించిన వార్డు సభ లో శివునిపల్లిలోని చెరువు కట్టపై ఏపుగా పెరిగిన ముళ్ళపొదలతో రైతులు,ముదిరాజ్ మత్స్యకారు లు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వాటిని తొలగించాలని కోరగానే గురువారం జేసీపీ సహా యంతో ముళ్ళ పొదలను తొలగిస్తున్నందున స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శివునిపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ చిక్కుడు రమేష్ ముది రాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**స్టేషన్ ఘన్‌పూర్ , జూన్ 11 ( జనం సాక్షి ) :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందు తుందని తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ఎల్లయ్య అన్నారు. చిలుపూర్ మండ లంలోని వెంకటాద్రిపేటగ్రామంలో ప్రభుత్వ పాఠశా ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం,ప్రతి బాల బాలికలను పాఠశాలలో చేర్పించడం లక్ష్యంగా బడిబాట కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యా ర్థులు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానోపా ధ్యాయుడు ఎల్లయ్య మాట్లాడుతూ పాఠశాల వయస్సుగల పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించా లని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాల ల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా సౌకర్యాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యా ర్థులకు చదువుతో పాటు ఆటలు,పాటలు వంటి మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని,తల్లిదండ్రులు ప్రతి నెలా పిటిఎం కు హాజరై విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యా యుల ద్వారా తెలుసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వెంకటయ్య, మంజుల,కాత్యాయని,స్వరూప, రేఖ విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీకే ఓసీ-3లో నూతన క్రేన్ ప్రారంభం

- ఉత్పత్తి, ఉత్పాదకత పెంపే లక్ష్యం
- సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి
- రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ లక్ష్యాలు సాధించాలి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఉత్పత్తి, ఉత్పాదకత పెంపే లక్ష్యమని, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ లక్ష్యాలు సాధించాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సింగరేణి భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసీ–3 ప్రాజెక్ట్‌లో గనుల కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన 12 టన్నుల ఏసీఈ కంపెనీ క్రేన్‌ను జనరల్ మేనేజర్ ఎ. రాజేశ్వర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఓసీ సెక్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జీఎం మాట్లాడుతూ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించే లక్ష్యంతో ఈ క్రేన్‌ను వినియోగంలోకి తీసుకువచ్చామని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను విజయవంతంగా చేరుకోవడానికి అవసరమైన విలువైన సూచనలు అందించారు. నూతన 12 టన్నుల క్రేన్ ప్రారంభం ప్రాజెక్ట్‌లో కార్యనిర్వహణ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడంతో పాటు ఉత్పాదకత లక్ష్యాల సాధనకు దోహదపడే మరో ముఖ్యమైన మైలురాయిగా నిలవనుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏరియా ఇంజనీర్ వి. రాజారావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ బిక్షమయ్య, ప్రాజెక్ట్ మేనేజర్ రాంబాబు, ఓసీ ఆపరేషన్స్ మేనేజర్ సంపత్, ప్రాజెక్ట్ ఇంజనీర్ బి. శ్రీనివాస్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల ప్రతినిధులు, పిట్ సెక్రటరీలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ నూతన కమిటీ ఏకగ్రీవం



**చిట్యాల, జూన్ 11(జనం సాక్షి ):** మండల ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ నూతన కమిటీ ఏకగ్రీవం గా గురువారం ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు పువ్వటి హరికృష్ణ,గౌరవ అధ్యక్షులు గుమ్మడి సత్యం,ప్రధాన కార్యదర్శి సర్వు రాజు,ఉప అధ్యక్షులు మారెళ్ల దేవేందర్ రెడ్డి,బుర్ర రవీందర్,జయ్యారపు రవీందర్,కోశాధికారి జన్నె వేణు,సలహా కార్యదర్శులు తొట్ల ఐలయ్య,సట్ల కొండల్,లావుడ్య రాకేష్,జోగు భాను,మేకల శ్రీనివాస్.

# మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్



**నడి కూడ జూలై 11 (జనం సాక్షి) :** నడి కూడ మండలంలోని 15 గ్రామాలలో రైతులకు నాణ్యమైన ప్రత్తి, వరి,మిరప, మొక్కజొన్న మరియు ఇతర పంటల విత్తనాలు అందించడం ప్రధాన లక్ష్యమని, నకిలీ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించారాదని నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నడికూడ మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ తెలిపారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో నడికుడ మండలంలోని విత్తనాలు, పురుగు మందులు మరియు ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ అనుమతి పొంది లైసెన్సు కలిగిన అధికృత డీలర్ల వద్ద నుంచి మాత్రమే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, విత్తనాల ప్యాకెట్‌పై ఉన్న లాట్ నంబర్, గడువు తేదీ, కంపెనీ వివరాలను పరిశీలించాలని రైతులకు సూచించారు. బిల్లు మరియు విత్తనాల సంచులను భద్రపరచుకోవడం ద్వారా భవిష్యత్తులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా రైతులు నాణ్యమైన, ధృవీకరించబడిన విత్తనాలను మరియు అధికృత లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే మాత్రమే కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ తెలిపారు.

## చెరువు కట్టపై ముళ్ల పొదల తొలగింపు ప్రారంభం



**స్టేషన్ ఘన్‌పూర్ , జూన్ 11 ( జనం సాక్షి ) :** నాలుగవ వార్డులో చెరువు కట్టపై ఉన్నటువంటి ముళ్ల పొదల తొలగింపు కార్యక్రమాన్ని కౌన్సిలర్ బుర్ల రాజేశ్వర్ ప్రారంభించారు. స్టేషన్ ఘన్ పూర్ పట్టణకేంద్రంలోని శివునిపల్లిలోని నాలుగవ వార్డు కౌన్సిలర్ బూర్ల రాజేశ్వర్, మున్సిపల్ సిబ్బంది జేసీబీ సహాయంతో చెరువు కట్టపై ఉన్న ముళ్ల పొదల తొలగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శివుని పల్లి గ్రామ మాజీ సర్పంచ్ బూర్ల విష్ణు, మత్స్యకార సంఘం అధ్యక్షుడు చిక్కుడు రమేష్, ఉపాధ్యక్షుడు చెన్నూరు వేణు, 5 వార్డు కౌన్సిలర్ చల్ల రమ్య రఘు రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సంకెళ్ల రవి, పెద్ది రాజబాబు, పింగిలి రాహులు, వెయ్యి శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయంతో ప్రజల సమస్యలు దూరం చేయాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**కడెం: జూన్ 11 (జనం సాక్షి)** కడెం మండలాలలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరిష్కరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. కడెం మండలాలలో ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, వంతెనలు, సెల్ టవర్లు, తదితర మౌలిక సదుపాయాల కల్పన పనుల్లో అటవీ నిబంధనల కారణంగా ఆలస్యం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే పలుమార్లు సమస్యల పరిష్కారం పై అధికారులతో సమావేశాలు నిర్వహించడంతోపాటు, రెవెన్యూ శాఖ మంత్రి తో కూడా సమస్యల ప్రస్తావన జరిగిందని అన్నారు. త్వరలోనే మరోసారి మంత్రిని కలిసి, అటవీ అనుమతుల కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. అటవీ అధికారులు తమ పరిధిలో ఉన్న అంశాల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని వివరించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఇస్లాంపూర్ గ్రామంలో గ్రామపంచాయితీ, అంగన్వాడి భవనాలు ప్రారంభించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి., డిపివో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ శాఖల అధికారులు స్థానిక గ్రామాల ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక కేంద్రాలు మంజూరు చేయాలి

### బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం



**తాండూర్, జూన్ 11(జనం సాక్షి )** మంచిర్యాల జిల్లా : తాండూర్ మండలంలో పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలను మంజూరు చేయాలని అదనపు కలెక్టర్ చంద్రయ్యకు మాజీ ఎంపీపీ శ్రీదేవి, బిఆర్ఎస్పీ రాష్ట్ర నాయకుడు సతీశ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఆర్థికంగా వెనుకబడిన వారు చాలా మంది ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్క కేంద్రం కూడా మంజూరు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాంచందర్, చంద్రశేఖర్, శ్రీరాములు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి సీతక్క

- ఆరు గ్రామ సంఘాలకు సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం.
- మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు ప్రతినిధి,జూన్ 11(,జనంసాక్షి).** గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలంలోని లక్నవరం గ్రామంలో మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని ఆరు మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు సుమాంజలి, కిరణాంజలి, ప్రేమాంజలి, కమలాంజలి, పుష్పాంజలి, గీతాంజలి గ్రామ సంఘాలకు సంబంధించిన సమాఖ్య భవనాలు నిర్మించనున్నారు. ఈ భవనాలు పూర్తయిన అనంతరం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, పొదుపు-రుణాల నిర్వహణ, జీవనోపాధి కార్యకలాపాల అమలుకు శాశ్వత కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను మరింతగా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,గోవిందరావుపేట గ్రామ సర్పంచ్,మహిళా సంఘాల సభ్యులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీకి హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం



**కడెం: జూన్ 11 (జనం సాక్షి)** కడెం మండలంలోని అల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పాల రేగడి లో ఈనెల 17వ తేదీ బుధవారం రోజున నూతనంగా ప్రతిష్టాపించబోయే శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాప కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్ ను కడెం బిజెపి మండల అధ్యక్షుడు కాశీవేని శ్రీనివాస్ యాదవ్, ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆయనతోపాటు ఇస్లావత్ మోహన్ నాయక్, జోర్ సింగ్, శంకర్ పటేల్, మాడవి అఖిల్ పటేల్, ధన్ పటేల్ గ్రామ పెద్దలు తదితరులున్నారు.

## చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ నరేష్ నాయక్




**చిట్యాల, జూన్ 11( జనం సాక్షి):** స్థానిక చిట్యాల పోలీస్ స్టేషన్‌ను జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ నాయక్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ తనిఖీల్లో భాగంగా, స్టేషన్‌లో అమలవుతున్న క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ సాఫ్ట్‌వేర్ పనితీరుపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. మల్లేష్,సబ్ ఇన్స్పెక్టర్ పోచంపల్లి సతీష్ . స్టేషన్ పరిధిలో సిసిటిఎన్ఎస్ ద్వారా జరుగుతున్న ఆన్‌లైన్ సేవల పురోగతిని, కేసుల నమోదు విధానాన్ని అడిషనల్ ఎస్పీ కి కంప్యూటర్ స్క్రీన్ ద్వారా ప్రత్యక్షంగా వివరించారు. స్టేషన్‌లో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసుల రికార్డులను అడిషనల్ ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టెక్ టీం రైటర్లకు, సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న అన్ని కేసుల ఫైళ్లను, నిర్దేశించిన లక్ష్య సమయం లోపు పూర్తి చేసి, ఎలాంటి ఆలస్యం లేకుండా జుజుచీూ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ రికార్డులను ఎల్లప్పుడూ పారదర్శకంగా, అప్‌డేట్‌గా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ టెక్ టీం రైటర్స్ ఎ. మమత, జి. నాగమణి,లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండి మండలంలో సందర్శించిన ఎస్టీ యూనియన్ సభ్యులు



**సారంగాపూర్,జూన్11(జనం సాక్షి)** పెంబి మండల కేంద్రంలో పలు గ్రామాలను సందర్శించిన యస్ టీ యూనియన్ నిర్మల్ జిల్లా ప్రెసిడెంట్ రామారావు రాథోడ్ ఆయా సమస్యలపై మాట్లాడరు..అక్కడ ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు ఆయనతో పాటు యస్ టీ యూనియన్ నిర్మల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ యూత్ ప్రెసిడెంట్ ధనరాజ్ మరియు శ్రీనివాస్‌లు ఉన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వినతిపత్రం

### బిఆర్‌యు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా



**తాండూర్, జూన్ 11(జనం సాక్షి )** ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎం ఎన్ ఆర్ గార్డెన్ లో జరిగిన బూత్ లెవెల్ ఏజెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ మరియు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం గురించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఓటర్లకు అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసి ఆటో కార్మికుల సమస్యల గురించి వివరించి వారికి వినతిపత్రం అందించిన అధ్యక్షుడు మరియు బి ఆర్ టి యు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా వినతి పత్రం అందుకున్న కార్మిక శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి అనుకూలంగా స్పందించి ఆటో కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ హబీబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డెయిరీ ద్వారా మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం

- పటిష్ట ప్రణాళికతో పరకాల మహిళా డెయిరీని విజయవంతం చేయాలి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

హనుమకొండ ప్రతినిధి, జూన్ 11 (జనం సాక్షి) : పటిష్ట ప్రణాళిక, సమర్థవంతమైన నిర్వహణతో పరకాల మహిళా డెయిరీని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం హనుమకొండ కలెక్టరేట్‌లో పరకాల మహిళా డెయిరీ పనుల పురోగతి, పాల ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యూహాలపై హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే



సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పరకాల మహిళా డెయిరీని గొప్ప లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పాల సేకరణ, ఉత్పత్తి, నాణ్యత, మార్కెటింగ్ అనే నాలుగు అంశాలు డెయిరీ విజయానికి కీలకమని పేర్కొన్నారు. డెయిరీ ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం లభించడంతో పాటు, సంస్థకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం కూడా ముఖ్యమని అన్నారు.డెయిరీకి పాలు సరఫరా చేసే రైతులకు వారం లేదా పది రోజుల వ్యవధిలోనే చెల్లింపులు జరిగేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. రైతుల విశ్వాసమే డెయిరీకి బలమని పేర్కొన్నారు.పరకాల మహిళా డెయిరీ నిజాయితీ, నిబద్ధత, పారదర్శకతను పెట్టుబడిగా పెట్టుకుని ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం కరపత్రాలు, ప్రచార సామగ్రి రూపొందించి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.



## లారీ డ్రైవర్ మృతి

హనుమకొండ ప్రతినిధి జూలై 11 (జనం సాక్షి) :గురువారం దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో ఊరుగొండ వద్ద జాతీయ రహదారి డివైడర్ లోని మొక్కలకు నీరు ను పడుతున్న ట్యాంకర్ ను గుడెప్పాడ్ వైపు వెళ్తున్న లారీ ఢీ కొంది.దీంతో లారీ డ్రైవర్ వనపర్తి జిల్లా కిల్లా ఘనపూర్ మండలం రుక్కన్న పల్లి గ్రామానికి చెందిన నక్క బాలయ్య (40) అక్కడికక్కడే మృతి చెందగా, టిప్పర్ డ్రైవర్ ముసూఫ్ కార్తీక్, క్లీనర్ గోపాల్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే విషయం తెలుసుకున్న పరకాల రూరల్ సీఐ సుధాకర్ రెడ్డి , దామెర ఎస్సై అశోక్ ఘటనా స్థలానికి చేరుకుని, క్రేన్ సహాయంతో వాహనాలను పక్కకు తప్పించారు.అప్పటికే ట్రాఫిక్ జామ్ కావడం తో వాహనాలను క్లియర్ చేశారు.డ్రైవర్ నక్క బాలయ్య మృత దేహాన్ని బయటకు తీసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో సీఐ, ఎస్సై తమ చేతులతో మృతదేహాన్ని తీసి అంబులెన్స్ లో వేశారు.ఈ ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ ముసూఫ్ కార్తీక్ పై మృతుడి భార్య నక్క అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొంక అశోక్ పేర్కొన్నారు.

## జీవన మనుగడకి మొక్కలే ప్రధానం

సారంగాపూర్,జూన్11(జనం సాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా గురువారం చించోలి బి గ్రామ పంచాయతీలో పరిధిలో గల అటవీ పార్క్ లో అటవి శాఖ అధికారుల అధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో ఎఫ్డీఓ నాగిని భాను ఎఫ్ ఆర్ ఓ రామకృష్ణారావు స్థానిక సర్పంచులు వెన్నెల సాయన్న, మకునూరు వర లక్ష్మి కౌన్సిలర్లు అదికారులు పాల్గొన్నారు.



## 'మా శక్తి' బ్రాండ్ ఉత్పత్తులకు కొత్త గుర్తింపు

- మహిళా సంఘాల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ లక్ష్యం
- బ్రాండింగ్ - ప్యాకింగ్ - డిజిటల్ మార్కెటింగ్‌తో మహిళలకు ఆర్థిక సాధికారత.
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి, జూన్ 11(జనంసాక్షి) : ములుగు జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను ఇకపై "మా శక్తి" బ్రాండ్ పేరుతో మార్కెట్లోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు తో కలిసి మహిళా ఉత్పత్తుల "మా శక్తి" బ్రాండ్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాలు తయారు చేస్తున్న పసుపు, కారం, ఇప్పపువ్వు ఉత్పత్తులు, హస్తకళలు, పెయింటింగ్స్, బొమ్మలు, టైలరింగ్ ఉత్పత్తులు తదితర వస్తువులకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా "మా శక్తి" బ్రాండ్‌ను రూపొందించినట్లు తెలిపారు. బ్రాండింగ్, ప్యాకింగ్, లేబులింగ్ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరగడంతో పాటు మార్కెట్లో విశ్వసనీయత, గౌరవం లభిస్తాయని పేర్కొన్నారు. మేడారం, లక్నవరం, బొగత జలపాతం, రామప్ప వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయ



కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ఉత్పత్తులను పర్యాటక రంగంతో అనుసంధానం చేయడం ద్వారా అధిక ఆదాయం సమకూరే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారవుతున్న అన్ని ఉత్పత్తులకు ఒకే బ్రాండింగ్, ఒకే లేబులింగ్ విధానం తీసుకురానున్నట్లు తెలిపారు. "మా శక్తి" బ్రాండ్ ద్వారా ఉత్పత్తులను రాష్ట్ర, దేశీయ మార్కెట్లతో పాటు అంతర్జాతీయ మార్కెట్లలోనూ విక్రయించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ చంద్రశేఖర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, అదనపు డీఆర్‌డీఓ గొట్టె శ్రీనివాస్, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో ములుగు జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి

ములుగు ప్రతినిధి, జూన్ 11(జనంసాక్షి) : వైద్య సేవల్లో ములుగు జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని, వర్షాకాల అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వైద్యశాఖ ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్‌గా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు నిర్వహించిన సమావేశానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులు, వైద్య సేవల విస్తరణ, వర్షాకాల ఆరోగ్య సన్నద్ధతపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం, మందుల లభ్యత, అత్యవసర సేవలు, రోగులకు సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. ములుగు జిల్లాను ఆరోగ్యం, విద్య తదితర రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. సమర్థవంతమైన పర్యవేక్షణ, క్షేత్రస్థాయి మానిటరింగ్‌తో అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని, ఇదే స్ఫూర్తితో వైద్యరంగంలోనూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ దయాలసిస్ సెంటర్ ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, అభివృద్ధి పనులు, సిబ్బంది కేటాయింపు, నిర్మాణ పనులు తదితర అంశాలపై సమగ్ర నివేదిక అందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, డీఎంహెచ్‌వో గోపాలరావు, వైద్యాధికారులు, మున్సిపాలిటీ కమిషనర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువులమ్మ బడి పిరం

రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లిస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతున్నది. జూన్ వచ్చి పాఠశాలలు మొదలైందంటే కుటుంబాల్లో ఒక వణుకు పుడుతుంది. ఆర్థికపరమైన ఇబ్బందులతో కూడుకున్న సమస్య, ఈ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వమే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజలకు విశ్వాసం కలిగినట్లు ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ఇంగ్లీష్ భాష, పట్ల, గణితం వైపు టీచర్లు మొగ్గు చూపి ఎక్కువ సమయం కష్టపడేటట్లు చూస్తే కొంత మెరుగై సామాన్య కుటుంబాలు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### పోలిక ఆపి, పిల్లాడి బలాన్ని పెంచండి

పెద్ద స్కూల్‌కి వెళ్తే పిల్లాడికి ఇంగ్లీష్ వస్తుంది.. కాబట్టి మనవాడిని అక్కడికి పంపాలని అనుకుంటారు. కానీ మన ఊరి పిల్లాడికి వ్యవసాయం, మెకానిక్, ఎలక్ట్రికల్ లాంటి స్కిల్స్ త్వరగా పడతాయి. 10వ తరగతి తర్వాత ఐటీఐ, పాలిటెక్నిక్ చేస్తే 18 ఏళ్లకే ఉద్యోగం వస్తుంది. పెద్ద స్కూల్‌కి లక్షలు పోసి డిగ్రీ చేసి నిరుద్యోగంగా ఉండడం కన్నా, తక్కువ ఖర్చుతో స్కిల్ నేర్చుకోవడం ఆచరణీయం. పిల్లాడి భవిష్యత్తు స్కూల్ బోర్డు మీద ఆధారపడి ఉండదు. ఇంట్లో తల్లిదండ్రులు పట్టించుకునే తీరు మీద ఆధారపడి ఉంటుంది. రోజు 30 నిమిషాలు పిల్లాడితో కూర్చుని హోంవర్క్ చూసే తల్లిదండ్రులు ఉన్న పిల్లలు, లక్షలు కట్టే స్కూల్ పిల్లల కన్నా బాగా రాణిస్తున్నారు. వరంగల్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ సీట్లకు డ్రా..

## పారదర్శకంగా అర్హుల ఎంపిక చేసాం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి, జూన్ 11 (జనంసాక్షి): వరంగల్ జిల్లా కలె క్టరే ట్ లోని గ్రీవెన్స్ హాల్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో విద్యార్థుల ఎంపిక కోసం డ్రా కార్యక్రమం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించబడింది. జిల్లాలోని 8 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో మొత్తం 122 సీట్లు అందుబాటులో ఉండగా, అందులో 60 నాన్-రెసిడెన్షియల్, 62 రెసిడెన్షియల్ సీట్లు ఉన్నాయి.1వ తరగతి సీట్లకు 60 సీట్లకు గాను 103 దరఖాస్తులు రావడంతో పారదర్శకంగా డ్రా పద్ధతిలో ఎంపిక చేపట్టగా, 5వ తరగతికి 62 సీట్లకు 44 దరఖాస్తులు మాత్రమే రావడంతో అందరూ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ప్రభుత్వం పేద, అర్హులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావు లేకుండా నిర్వహించామని, ప్రతి అర్హ విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. విద్యార్థులు ఉత్తమంగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆమె ఆకాంక్షించారు. అర్హుల ఎంపిక పారదర్శకంగా చేశామన్నారు. ఎంపికైన విద్యార్థులకు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్యతో పాటు, 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు హాస్టల్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఎంపిక జాబితాలను పాఠశాలల నోటీసు బోర్డులు, జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ప్రదర్శించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా విద్యాధికారి, ఎంఈఓలు, కమిటీ సభ్యులు, ఎస్సీ సంఘాల నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడికి గాయాలు

తొర్రూరు , జూన్ 11 (జనం సాక్షి): తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మార్క కొమురయ్య గౌడ్ (66) అనే గీత కార్మికుడు రోజు మాదిరిగానే తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన గీత కార్మికుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అమ్మాపురం గౌడ సంఘం సర్పంచ్ మార్క శ్రీనివాస్ గౌడ్ కోరారు.